01ATP12F_01ATP12F.qxd 12-09-2024 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# నీరు పుష్కలంగా ఉన్నా ఇవ్వలేని దుస్థితి

- ఐఏబి సమావేశం వాయిదా బాధాకరం
- తక్షణం నీటి విడుదల ప్రక్రియ, తేదీల ఖరారు చేయాలి
- ఉమ్మడి అనంతలో 5 లక్షల ఎకరాలకు పైగా విత్తనం వేయని పరిస్థితి
- వేసిన పంట చేతికందని పరిస్థితిలో రైతాంగం
- హామీలపై ప్రశ్నించకూడదనే డైవర్షన్ పాలిటిక్స్
- జిల్లాలో అదుపు తప్పిన శాంతి భద్రతలు
- వైసీపీ శ్రేణులే లక్ష్యంగా దాడులు శోచనీయం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్ట కరణ

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నా రైతాంగానికి ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతాంగం ఏకంగా 5 లక్షల ఎకరాలకుపైగా విత్తనం వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకం తర్వాత తొలిసారి అనంతపురంజిల్లాకు విచ్చేసిన అనంతను గురువారం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత మీడియాతో మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిపోయాక కుంగిపోవడం, గెలిచాక పొంగిపోవడం తమకు తెలియదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేద, బడుగు బలహీన వర్గాలకు, రైతాంగానికి తోడుగా ఉంటామని తెలిపారు. తమకు అధికారం కొత్త కాదు.. ప్రతి పక్షం కొత్త కాదని అన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అందరూ కలిసి కట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమిపై సమీక్షించుకుంటామని, క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ సిపి పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు.



అనంత వెంకటరామిరెడ్డి

**ప్రభుత్వానిది డైవర్షన్ పాలిటిక్స్ :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయ్యిందని, కేవలం ఫించన్లు ఇవ్వడం మినహా చేసిందేమీ లేదని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన కూడా చేయలేకపోతున్నారని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక, సమస్యలను పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే వైసిపి శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండి పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు అదుపతప్పాయని విమర్శించారు.

**5 లక్షల ఎకరాలకు పైగా విత్తనం నిల్ :**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సుమారు 5 లక్షల ఎకరాలకు పైగా విత్తనం వేయలేని పరిస్థితి నెలకొందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వేసిన పంట కూడా చేతికందే పరిస్థితి లేదని అన్నారు. అనంతపురం జిల్లాలో 68 శాతం, శ్రీ సత్యసాయి జిల్లాలో 52 శాతం వరకు మాత్రమే పంటల సాగు జరిగిందన్నారు. ఈ ఖరీఫ్‌లో జులై, ఆగస్టు మాసాల్లో విత్తనాలు వేయని పరిస్థితి నెలకొందని, జూన్‌లో సాగు చేసిన పంటలు కూడా చేతికందని దయనీయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఐఏబి సమావేశం వాయిదా బాధాకరం :**

ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (ఐఏబి) సమావేశం వాయిదా వేయడం బాధాకరమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. విజయవాడలో వరద సమస్య ఉందని మీటింగ్ వాయిదా వేశారని, ఇక్కడ రైతాంగంకూడా తీవ్ర ఇబ్బందుల్లో ఉందని గుర్తు చేశారు. తక్షణం ఐఏబి సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు, తేదీలు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కూడా చర్చించినట్లు చెప్పారు. ఇటీవల తుంగభద్ర డ్యాం వద్ద గేట్ సమస్య వచ్చిందని, ఇప్పుడు డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నా నీరు ఇవ్వలేని పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. తక్షణం తాగు, సాగునీటి అవసరాల కోసం హెచ్ఎల్‌సికి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

- ఆకాశవాణి ఫోన్‌ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

అనంతపురం రేడియోస్టేషన్‌లో గురువారం ఉదయం 7.45 నుండి 8.15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని పంట సాగుదారు హక్కు పత్రం అంశంపై వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులతో కలిసి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల రైతుల నుండి ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండలం నుండి ఈరస్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో అనావృష్టి ఎక్కువగా వుందని పంట నష్టపరిహారాన్ని సబ్సిడీ, ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఏమైనా వున్నాయా తెలపాలని కోరారు. దీనికి సంబంధించి కలెక్టర్ సమాధానం ఇస్తూ కౌలు రైతులకు సంబంధించి అగ్రిమెంట్ గ్రామ రెవెన్యూ అధికారుల నుండి కౌంటర్ సిగ్నేచర్ పొంది వుండాలని, భూమి హక్కు దారు ఎవరు సంబంధిత డాక్యుమెంట్లు పూర్తిస్థాయిలో నివేదికలు తెలిపి వున్నట్లు అయితే రుణాలు కావచ్చు, ప్రభుత్వం అందించే ఉచిత బీమా, ఇన్‌ఫుట్ సబ్సిడీ, వ్యవసాయ అనుబంధశాఖలకు సంబంధించి పంట నష్టం, ప్రకృతి వైపరీత్యం సంబంధించి ప్రభుత్వం నుండి అందే ప్రతి ఒక్కటి మీకు అందుతాయని తెలిపారు. ఆత్మకూరు మండలం నుండి రైతు పుల్లయ్య మాట్లాడుతూ చుక్కల భూమికి సంబంధించి సమస్యలను పరిష్కారమయ్యేవిధంగా చూడాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ చుక్కల భూమికి సంబంధించి రెవెన్యూ రిజిస్ట్రేషన్ ఎంక్వైరీ నిర్వహించడం జరుగుతుందని ఇది త్వరలోనే పూర్తవుతుందని, నివేదిక వచ్చిన తరువాత దానికి సంబంధించి జాయింట్ కలెక్టర్ చుక్కల భూమికి సంబంధించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. అనంతపురం రూరల్ మండలం నుండి రైతు పోలేరయ్య మాట్లాడుతూ కౌలు రైతులకు సంబంధించి ఖరీఫ్ పంటలకు కాకుండా ఉద్యానవన పంటలైన మామిడి, సపోట, చీనీ వంటి పంటలకు కూడా వస్తాయి అని అడిగారు. దీనికి సంబంధించి భూమి గల రైతు నుండి మీరు అగ్రిమెంట్ చేసుకునే రోజు నుండి 11 నెలల వరకు వర్తిస్తుందని అంటే ఖరీఫ్ రబీ రెండు పంటలకు కూడా వర్తించే విధంగా ఉంటాయని అలాగే 11 నెలలైనా తరువాత కూడా మీరు దానిని రెన్యువల్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాప్తాడు మండలం నుండి రామచంద్రుడు మాట్లాడుతూ దేవాదాయశాఖకు సంబంధించిన భూములను కౌలుకు తీసుకున్నామని బ్యాంకు రుణం, సబ్సిడీలు ప్రభుత్వం నుండి నష్టపరిహారాలు వచ్చే అవకాశం వున్నాయా అని తెలపగా ఇందుకు గాను దేవాదాయశాఖ భూమిగానీ, ప్రైవేటు భూమి గాని రెండు ఒకే విధంగా చూడడం జరుగుతుందని పంట రుణం, పంట బీమా, సబ్సిడీ అన్ని కూడా అందుబాటులో వుంటాయని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలు రకాల భూ సమస్యలపై కొందరు మాట్లాడడం జరిగిందని దీనికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ భూ సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి సంబంధించి మీ సమస్యలను ఫోన్ నెంబర్ 8500292992కు వాట్సాఫ్ ద్వారా సమస్య తెలిపితే అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. బ్యాంకు లోన్లకు సంబంధించి ఏమైనా సమస్యలు వుంటే ఎల్‌డిఎం నర్సింగరావు ఫోన్ నెంబర్ 9440905431కు ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య తెలిపితే సంబంధిత ప్రాంతంలోని మేనేజర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా సహకరిస్తామని తెలిపారు. అనంతరం రేడియోస్టేషన్‌లోని కార్యాలయం, కంట్రోల్ రూమ్, లైబ్రరీ, ప్రసార విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసయాశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి నరసింహారావు, ఏడి ఫిరోజ్‌ఖాన్, ఎల్‌డిఎం నర్సింగరావు, పట్టు పరిశ్రమశాఖ, పశుసంవర్ధశాఖ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విశాల ఫెర్రర్‌కు స్పెయిన్ డాక్టరేట్ ప్రధానం







విశాల ఫెర్రర్ డాక్టరేట్‌ను అందుకుంటున్న దృశ్యాలు

**అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా ఆర్డిటి ఉమెన్ వింగ్ డైరెక్టర్ విశాల ఫెర్రర్‌కు స్పెయిన్‌కు చెందిన బూర్గోస్ సిటీ యూనివర్సిటీ ఆఫ్ బర్గోస్ నుంచి గురువారం మధ్యాహ్నం డాక్టరేట్ అందించారు. దేశంలో మహిళల హక్కులు, సమానత్వంపై విశేష కృషి చేస్తున్న ఆమెకు ప్రత్యేకంగా డాక్టరేట్‌ను అందజేశారు. గతంలో ఆర్డిటి సంస్థను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రత్యేకమైన చొరవతో అన్ని వర్గాల వారికి విద్య, వైద్యం క్రీడలు హౌసింగ్ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేసిన నేపథ్యంలో ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు ఆయన సతీమణి అన్నే ఫెర్రర్‌కు స్పెయిన్ యూనివర్సిటీలు డాక్టరేట్ అందించారు. నేడు ప్రత్యేకంగా ఆర్డిటి ఉమెన్ వింగ్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్‌కు డాక్టరేట్ అందించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ

- ఇండియా-సి జట్టు భారీ స్కోరు 375/5 - ఇండియా - బి టీమ్‌తో మ్యాచ్
- ఇండియా-ఏ 288/8 - అర్ధ సెంచరీలతో రాణించిన సామ్స్ ములానీ,తనుష్

















**అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా-బి టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా-సి జట్టు క్రీడాకారుడు ఇషాన్ కిషన్ సెంచరీతో కదంతొక్కాడు. దీని ఫలితంగా ఇండియా-సి జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. మరో మ్యాచ్‌లో ఇండియా-ఏ,డి జట్లు పోటీ పడ్డాయి. ఇండియి-ఏ జట్టులో సామ్స్ ములానీ, తనుష్‌లు అర్ధసెంచరీలు సాధించగా ఏ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేసింది. గురువారం అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ మ్యాచ్ ఇండియా-ఏ,డి మధ్య ఇండియా బి,సి జట్ల మధ్య నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్ మొదలయ్యాయి.

**ఇషాన్ కిషన్ మెరుపులు ఇండియా-సి 375/5 :** టాస్ గెలిచి ఇండియా బి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఇండియా బీ తో జరిగిని మ్యాచ్‌లో మెరిశాడు. రెండో డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ 126 బంతుల్లో 14 ఫోర్లు,3 సిక్సర్లతో 111 సెంచరీతో అదరగొట్టాడు. ఇతనికి తోడుగా బాబా ఇంద్రజిత్ 136 బంతుల్లో 9 బౌండరీలతో 78 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ 46, సాయిసుదర్శన్ 43, రజట్ పటిదార్ 40 పరుగులు చేశారు. ఆటముగిసే సమయానికి ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 70 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 375 పరుగులు చేసింది. ఇండియా బి జట్టు బౌలర్లలో ముకేష్‌కుమార్ 3, నవదీప్ శైనీ,రాహుల్ చాహర్ చెరో వికెట్ తీసుకున్నారు.

**ఇండియా ఏ జట్టు 288/8 :** మరో మ్యాచ్‌లో ఇండియా ఏ,డి జట్టు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన ఇండియా డీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇండియా ఏ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 288 పరుగులు చేసింది. జట్టులో సామ్స్ ములానీ 88(8 ఫోర్లు, 3 సిక్సర్లు) లతో అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ఐపిఎల్ స్టార్ ప్లేయర్ రియాన్ పరాగ్ 29 బంతుల్లో 5 ఫోర్లు, సిక్సర్ సహాయంతో 37 పరుగులు చేశారు. ఇండియా డీ బౌలర్లలో హర్షిత్ రాణా, కవిరప్ప, అర్ష్‌దీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

# అర్హులైనవారందరికీ 100 రోజుల పనిదినాలు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**పుట్టపర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

అర్హత కలిగిన జాబ్‌కార్డు ఉన్న వారందరికీ ఖచ్చితంగా 100 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ప్రజా పరిష్కార వేదిక సమావేశ మందిరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ పనులు ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్దేశించిన పనిదినాలు 79 లక్షలు కాగా, ఇప్పటి వరకు 57.19 లక్షలు(72.39%) గణాకం వివరాలు ఉన్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎక్కువ మోతాదులో బాగస్వామ్యం చేసే దిశగా చిత్తశుద్ధితో ఎంపిడిఓలు, పిఓలు, ఎపిఓలు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటి వరకు అతితక్కువ ప్రగతి కనబరచిన మండలాల పనితీరు మెరుగుపరుచుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదన్నారు. హౌసింగ్ గృహ నిర్మాణాలకు ఉపాధి హామీద్వారా 90 రజుల పనిదినాలు కల్పించాలని ఉపాధి హామీకు సంబంధించినరికార్డులన్నింటినీ సక్రమంగా నిర్వహించాలని ముఖ్యంగాకొలతల ప్రకారం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఉండే విధంగా వేతనదారులతో పనులు చేయించాలన్నారు. ఇంకా ఏమైనా పెండింగ్ బిల్లులు ఉంటే వెంటనే చెల్లించాలని, ఈఈ, డిఇలుక్షేత్రస్థాయిలో పనులు తనిఖీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు, లేక వాస్తవ వివరాలు ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు త్రాగునీటి సౌకర్యం వంటి వసతులు కల్పించాలని, పంచాయతీ రాజ్ ద్వారామంజూరైన పనులను అక్టోబర్ 2 నాటికి మొదలు పెట్టే విధంగా పనులు వేగవంతం చేయాల న్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్ఇ మురళీ మోహన్, హౌసింగ్ పిడి వెంకటనారాయణ పాల్గొన్నారు.

**స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలనువిజయవంతం చేయండి**

ఈ నెల 17వ తేది నుండి అక్టోబర్ 02వ తేదివరకు నిర్వహించే స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులతో సమీక్షించి దిశానిర్దేశ్యం చేశారు. క్లీన్లైన్స్ ఈస్ సర్వీస్ అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగాంగా ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శిలు, ఈవోఆర్‌డిఎస్, డిఎల్‌పిఓలు, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యంకావాలన్నారు. గత సంవత్సరం 2023లో చెత్తలేని భారత దేశం అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. అదే తరహాలో ఈ సంవత్సరం 2024లో స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ సెప్టెంబర్ 17వ తేది నుండి అక్టోబర్ 2వ తేదివరకు వివిధ కార్యక్రమాలను విజయవతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# గృహ నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయండి

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి**

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ం గృహ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని గృహ నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు హౌసింగ్ శాఖ 100 రోజుల లక్ష్యసాధన అంశాలపై జిల్లా కెలక్టర్ హౌసింగ్ పిడి వెంకటనారాయణతోకలసి ఈఈలు, డిఇలు, ఎఇలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 72,353 ఇళ్ళ నిర్మాణాలు చేపట్టగా, 22,756 పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ళను 2025మార్చినాటికి పూర్తిచేసేలా కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు క్షేస్త్రాయిలో హౌసింగ్ అధికారులు సందర్శించి, ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. ఇందుకు రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫర, పురపాలక శాఖ, విద్యుత్ తదితర శాఖల అధికారులు కూడా గృహ నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఈ నెల 20 నాటికి మొత్తం 3190 గృహాలను పూర్తిచేయాలని అలాగే స్టేజ్ కన్వర్షన్‌లో ఉన్న 25,441 గృహాలను 100% పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ధరమవరం డి.శంకర్‌లాల్, కదిరి డి.శ్రీనివాస్, పెనుకొండ డి.శివకుమార్ నాయక్, పుట్టపర్తి రమణారెడ్డి, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.



02ATP27_02ATP27.qxd 12-09-2024 PM 10:30 Page 1



## అండగా ఉంటా... అధైర్య పడకండి....

### కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య...

**కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**


మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న తలారి రంగయ్య

మండల పరిధి లోని కొత్తూరు గ్రామంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నత కారెబజ్జి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఆ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం అనంతపురం పార్లమెంటు మాజీ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య గురువారం కొత్తూరు గ్రామంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ స్వామి, వైయస్ఆర్సిపి పార్టీ నాయకులు నారాయణపురం వెంకటేశులు, న్యాయవాధి హనుమంతరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకొండి ఏఓ సరిత

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త,**


రైతులతో ఈకేవైసీ చేయిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగావున్న రైతులు పంటనమోదు చేసుకొన్న ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని ఏఓ సరితా అన్నారు.మండంలోని వేపుల పర్తిలో రైతులకు ప్రత్యన్మయ పంటలసాగుకు 80శాతం సబ్సిడీతో ఉలవలు అందించిన అనంతరం రైతులతో ఈకేవైసీ చేయించారు మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 8295మంది రైతులు ఈ క్రాప్‌బుకింగ్ చేయించుకొన్నారని అందులో 343మంది మాత్రమే ఈకేవైసి చేయించుకొన్నారని అన్నారు.ఈకేవైసి చేయించుకొకపోతే ప్రభుత్వంనుండి వచ్చే రాయితీలు,పంటనష్టపరిహారం అందదని అన్నారు.

## ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధిపై అవగాహన...

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మండలంలోని గోనబావి హైస్కూల్‌లో ఉన్న విద్యార్థులకు గురువారం హెడ్‌మాస్టర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మీకు తెలుసా?, ఐఈసి ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్ రెండు నెలలు అవేర్నెస్‌లో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది. ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలని, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధిత సుఖ వ్యాధుల మరియు చికిత్స గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏఆర్‌టి మందులు, ఏపిఎస్ఏసిఎస్ ఏపిపి, టోల్‌ఫ్రీ నెంబర్ 1097గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీలకంత, హెడ్ మాస్టర్ సుబ్రమణ్యం, సచివాలయం సిబ్బంది, స్కూల్ స్టాఫ్ మరియు మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, ఔట్రీచ్ వర్కర్, పీర్ ఎడ్యుకేటర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా అధ్యక్షుడిని సత్కరించిన నాయకులు

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**


వైకాపా జిల్లా అధ్యక్షులు అనంతను సన్మానిస్తున్న వైకాపా నాయకులు

అనంతపురం పార్లమెంట్ జిల్లా వైసిపి అధ్యక్షుడిగా నియమితులైన అనంత వెంకటరామిరెడ్డిని ఆ పార్టీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, వైకాపా నాయకులతో కలిసి శాలువా కప్పి సత్కరించారు. గురువారం డి.హీరేహాళ్ మండలంకు చెందిన వైకాపా కనీన్వనర్ ఆ పార్టీ నాయకులతో అనంతపురంకు తరలివెళ్లి ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్చం అందించి శుబాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఓబుళాపురం గ్రామ సర్పంచ్ మల్లికార్జున, వైకాపా నాయకులు నాగరాజు, కల్యం సురేష్, గొల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం రూ.20,600

**శెట్టూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


వరద బాధితులకు నగదును అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సేవా స్పూర్తితో విజయవాడలోని వరద బాధితులకు శెట్టూరు మండలం బొచ్చుపల్లి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళ్యాణదుర్గంలోని ప్రజా వేదికలో మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామికి వరద బాధితులకు సహాయంగా 20,600 రూపాయల నగదును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి పి.రామరాజు, మాజీ జడ్పిటిసి గురు ప్రసాద్, బసంపల్లి హనుమంతరెడ్డి, బొచ్చుపల్లి మాజీ సర్పంచు చంద్రప్ప, మచ్చన్న, సురేష్, మల్లి, నాగేంద్ర, రామాంజి, బాషా, ముచ్చర్లపల్లి చిత్తప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోబ్బర్లపల్లి నుండి కోడిపల్లి వరకు కంపచెట్లు తొలగింపు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త,**


కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

మండంలోని పడమటి కోడిపల్లి సర్పంచ్ మమతగంగాధర పొబ్బర్లపల్లి నుండి పడమటి కోడిపల్లి వరకు రోడ్డుకు ఇరువైవులావున్న కంపచెట్లను గురువారం జేసీబితో తొలగించారు. వాహనదారులు కంపచెట్లవలన ఇబ్బందులు పడుతున్నారని కంపచెట్లను తొలగించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థినులకు వేడి నీళ్లు సౌకర్యం.

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**


గీజర్ సదుపాయం కల్పించిన మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి

కేజీబీవి విద్యార్థినీలకు తెదేపా మహిళా విభాగం నాయకురాలు, మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి తెదేపా తరుపున వేడి నీళ్ల సదుపాయం కల్పించారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో ఆమె వేడి నీళ్ల కోసం గీజర్ సౌకర్యం ఏర్పాటు చేశారు. కేజీబీవి విద్యార్థినుల కోరిక మేరకు ఈ సదుపాయం కల్పించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదువుకొని ఉన్నత చదువులతో ఉన్నత కొలువుల్లో నియమితులై బంగారు భవిష్యత్తును కొనసాగించాలని ఆమె ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి సారించి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను అవగతం చేసుకొని ఉత్తమ శ్రేణిలో నిలవాలని ఆమె తెలిపారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడారంగంలోనూ తమ శక్తి సామర్థ్యాలను చూపుతూ ఎన్నో విజయాలను అందుకోవాలని, అప్పుడే జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబోదన చేసిన గురువులకు సార్థకత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయునులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**రాయదుర్గం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రమేష్

వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా 90% అంటువ్యాధులను రాకుండా అరికట్ట వచ్చని వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛ రాయదుర్గం స్వస్థ రాయదుర్గం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని చంద్రబాబునాయుడు కాలనీలో అవగాహన శిబిరం నిర్వహించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా దోమతెరలు వాడాలని, నీటి నిలువలపై మూతలు వేసుకోవాలని, వారినికి ఒకసారి డ్రైడే పాటించాలని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు లింగ వివక్షత నిర్మూలనపై ఆరోగ్య బోధకుడు కెంచే లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. ఆడయిఅ మగైనా ఇద్దరూ సమానమని, వివక్ష చూపవద్దని ఆడపిల్లలంటే తక్కువ కాదని చెప్పారు. అవకాశాలు కల్పిసేనత బాలికలు కూడా అన్ని రంగాలోన్ల రాణిస్తారని తెలిపారు. కడుపులో ఉండగానే స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ జరిపి ఆడకూతురైతే అబార్షన్ పేరుతో భ్రూనహత్య చట్ట విరుద్దమన్నారు. అలా లింగ నిర్ధారణ జరిపితే సంబంధిత వైద్యులు, తల్లిదండ్రులకు మూడు నెలల జైలు శిక్ష, పదివేలు జరిమానా విధించేందుకు చట్టం ఉందని చెప్పారు. ఆడపిల్లల్ని బాగా చదివించాలని, బాల్య వివాహాలు చేసి ఆడపిల్లల జీవితాలు నాశంచేయవద్దనికోరారు. అంతకుముందు వైద్యఆరోగ్య సచివాలయ సిబ్బంది ఇల్లు ఇల్లుతిరుగుతూ దోమలార్వా నిల్వలను గుర్తించి తొలగించి కుటుంబాలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరవేక్షకులు శాంతికుమారి, సరోజ, మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**కంబదూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ వనజ అక్కమ్మ

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ వనజ అక్కమ్మ పేర్కొన్నారు. కంబదూరు మండలం చెర్లోపల్లి గ్రామ సచివాలయ పరిధిలో సిడిపిఓ ఆదేశాల మేరకు గురువారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గుర్చి వారికి అవగాహన కల్పించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పిల్లలు ఆరోగ్యంగా పుడతారిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ రామాంజినేయులు, పంచాయితీ కార్యదర్శి వీర శంకర్, మహిళాపోలీసు ఇంద్ర యాదవ్, వెల్ఫేర్ అసిస్టెంట్ వన్నూరు స్వామి, అంగన్‌వాడీ టీచర్లు రూప, గంగరత్న, సువర్ణమ్మ, ముత్యాలమ్మ, ఆశావర్కర్లు, రామాంజినమ్మ, గర్భిణీ మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని విద్యుత్ ఉద్యోగి ఆత్మహత్య

**కంబదూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


విద్యుత్ ఉద్యోగి రామాంజినేయులు (ఫైల్‌ఫోటో)

కళ్యాణదుర్గం పట్టణంలోని పార్వతి నగర్‌లో విద్యుత్ ఉద్యోగి రామాంజినేయులు అనునతడు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనగురువారం ఉదయం చోటు చేసుకుంది. మృతుడు కంబదూరు మండలంలోని తిమ్మాపురంగ్రామ లైన్ మేన్‌గా పని చేస్తుండేవాడు. ఆత్మహత్య చేసుకోవడానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్టోర్ డిపోలపై క్షేత్రస్థాయిలో విజిలెన్స్ దాడులు

**బెలుగుప్ప, సెప్టెంబర్ 12 ప్రభాతవార్తి**


తనిఖీ నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

మండల పరిధిలో అంకంపల్లి, కోనంపల్లి గ్రామాల్లో సిఐ గలల్ బాషా, ఎస్ఐ ఫణీంద్ర రెడ్డి, ఏఓ భాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో స్టోర్ డిపోలను తనిఖీ చేయగా బియ్యంలో ఇచ్చే స్టాక్ కన్నా తక్కువగా ఉన్నాయని, సిక్స్ఎ కేసులను నమోదు చేశారు. అందులోభాగంగా రెండు, నాలుగు స్టోర్లను తనిఖీ చేయగా ఇచ్చే స్టాక్‌కు, ఉండే స్టాక్‌కు ఏ మాత్రం తేడా లేకుండా ఉన్నాయని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నగేష్, విఆర్ఓలు గోవిందప్ప, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

**బెలుగుప్ప, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. దీనికి ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో, మండల స్థాయి డ్రిల్ టీచర్లు పాల్గొన్నారు. అందులో భాగంగా క్రీడలను ఏర్పాటు చేసి గెలుపొందిన వారిని 17వ తేది నియోజకవర్గ స్థాయిలో పోటీలు ఉంటాయని గెలిచిన వారికి తెలిపారు. అనంతరం మండల స్థాయి పోటీలలో 160 మంది పాల్గొన్నారని డ్రిల్ టీచర్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వినాయక నిమజ్జనోత్సవం

### -1200 మంది పోలీసులతో భారీ బందోబస్తు

**హిందూపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

వినాయకచవితి పండుగను పురస్కరించుకుని ఏడు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుని నిమజ్జనం వేడుకలు శుక్రవారం హిందూపురంలో నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఏడాది కూడా 200 విగ్రహాలను హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేశారు. ఉత్సవాలు శాంతియుతంగా జరిగేందుకు రెండుమార్లు పోలీసులు, ఇతర విభాగాల అధికారులు శాంతి కమిటీ సమావేశాలు కూడా నిర్వహించి తగు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా వుండేందుకు ముందుజాగ్రత్త చర్యగా 1200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి మహేష్ మీడియాకు తెలిపారు. గుడ్డం శ్రీరంగనాథస్వామి ఆలయ కోనేరులో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న సందర్భంగా క్రేన్లు, సంబంధిత ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. గత ఏడాది నిమజ్జనం వేడుకలు మూడు రోజుల పాటు ఆలస్యంగా జరిగిన నేపథ్యంలో ఈసారి అలా అవాంతరాలు జరగకుండా ఉత్సవాల కమిటీలతో పోలీసులు చర్చించారు. డిజెలు, ఇతర సౌండ్ సిస్టంను రాత్రి 10 గంటలలోపు బంద్ చేయాలని సూచించారు. అంతేకాకుండా పట్టణానికి వివిధ రహదారుల నుండి వచ్చే వాహనాలను మళ్లించినట్లు డిఎస్పి వివరించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఇనాయతుల్లా

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


ఇనాయతుల్లాకు నియామకపత్రం అందచేస్తున్న వైఎస్ షర్మిల

సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా హిందూపురం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంహెచ్ ఇనాయతుల్లాను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇనాయతుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వినాయకుని నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలన

**హిందూపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


కోనేరును పరిశీలిస్తున్న డిఇ, తదితరులు

హిందూపురం పట్టణంలో శుక్రవారం జరిగే వినాయకుని నిమజ్జనానికి ఏర్పాట్లను గురువారం మున్సిపల్ డిఇ బాలసుబ్రమణ్యం, మాజీ మున్సిపల్‌చైర్మన్ డిఎస్ విద్యాసాగర్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, మాజీ మున్సిపల్‌చైర్మన్ అనిల్, తదితరులు పరిశీలించారు. ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని వారు సూచించారు.

## అభాగ్యులు అల్లాడుతున్నారు.. జోలిపట్టాం సాయం చేయండి

### - గోరంట్లలో విరాళాల సేకరణలో వ్యవసాయ జిల్లా కార్మిక సంఘం నేతలు

**గోరంట్ల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


పట్టణంలో విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

వరదల బారిన పడిన విజయవాడ ప్రాంతంలో అభాగ్యులు అల్లాడుతున్నారని వారికి సాయం కోసం వ్యవసాయ కార్మిక సంఘం తరుపున జోలిపట్టాం ప్రతి ఒక్కరూ సాయం చేయండి అంటూ విరాళాల సేకరణకు ముందుకు వచ్చారు. ఆ సంఘం నేతలు గోరంట్ల మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్యల అధ్యక్షతన రెండు సంఘాల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేటప్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గత పది రోజుల క్రితం వరుసగా కురిసిన వర్షాలతో విజయవాడ నగరం అతలాకుతలమై బుడమేరు నది పొంగి దాదాపు 4 లక్షల మంది ప్రజలు ఇప్పటికి నరకయాతను అనుభవిస్తున్నారన్నారు. తినడానికి తిండి వుండడానికి ఇళ్లు లేక అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల ప్రజలు, వ్యాపారులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నార్శింపల్లి ఆంజనేయులు, సాకే వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ముత్యాలప్ప, కెవిపిఎస్ మండల నాయకులు భాస్కర్, రవి, రామాంజినేయులు, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు బాబా, నంజుండప్ప, ప్రదీప్, శోభ, గంగమ్మ, రామాంజనమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారం తీసుకోవాలి

**గుత్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఓ ఢిల్లీశ్వరి, కళాశాల కరస్పాండెంట్ జయరంగారెడ్డిలు తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం సాయి జూనియర్ కళాశాలలో కిషోర బాలికలకు పౌష్టికాహార మాసోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు తప్పనిసరిగా వుండాలన్నారు. అనంతరం రక్తహీనత పట్ల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగేశ్వరి, ప్రిన్సిపాల్ కాంతారెడ్డి, అంగన్‌వాడిటీచర్లు శోభారాణి, ఉమామహేశ్వరి, నాగరత్న, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మహాగణపతి ఉత్సవాలకు శ్రీరాధా మనోహర్‌దాస్

**రాయదుర్గం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

పట్టణంలో కని విని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా ద్వితీయ సంవత్సరం జరుగుతున్న హిందూ మహా గణపతి ఉత్సవాలకు నేడు(శుక్రవారం) సాయంకాలం ఐదు గంటలకు అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు మరియు హిందూ ధర్మ ప్రచారకులు శ్రీరాధా మనోహర్‌దాస్ హాజరువుతున్నారని రాయదుర్గం వినాయక ఉత్సవ సమితి అధ్యక్షులు మరియు ఉత్సవ కమిటి సభ్యులు దేవిరెడ్డిపల్లి రాజేష్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ పర్యటన

**ధర్మవరం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ నెల 15 నుంచి 17వ తేది వరకు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ అధికారులు ఒక ప్రకటన విడుదల చేస్తూ బెంగుళూరు నుంచి 15వ తేది ఉదయం ఏడుగంటలకు బైరోడ్డుద్వారా 10:30గంటలకు ధర్మవరం చేరుకుంటారని తదుపరి 11 గంటలకు లోకల్‌గా గల కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. తదుపరి 16వ తేది ఉదయం 11 గంటలకు పుట్టపర్తిలో వర్కింగ్ జర్నలిస్ట్‌మీటింగ్‌లో పాల్గొంటారని, తిరిగి మధ్యాహ్నం ఒకటిన్నరకు ధర్మవరం చేరుకుంటారని తెలిపారు. తదుపరి మూడు గంటలకు రైల్వే స్టేషన్‌లో బ్యాటరీ వెహికల్ రవాణా చేయు కార్యక్రమంలో పాల్గొంటారని, సాయంత్రం నాలుగుగంటలకు అటల్‌బిహారీవాజ్‌పేయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రైజులను పంపిణీచేస్తారని తెలిపారు. అనంతరంఅనంతపురంకి బయల్దేరుతారని తెలిపారు. తిరిగి 17వ తేదిన ఉదయం 10 గంటలకు ధర్మవరంలో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని తదుపరి అనంతపురానికి వెళ్తారని తెలిపారు. అనంతరం ఇదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గవర్నమెంట్ మెడికల్ కాలేజీని సందర్శిస్తారని తెలిపారు. తిరిగి 18వ తేది సాయంత్రం విజయవాడకు బయల్దేరుతారని తెలిపారు.

## అక్రమంగా టిప్పర్లతో మట్టి తరలింపు

### - అనుమతులకు తిలోదకాలు - కాంట్రాక్టర్లు ఇష్టరాజ్యం

**రాయదుర్గం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**


భూపసముద్రం రోడ్డు పరిధిలో నల్లజాప గుట్టలో టిప్పర్లతో రోడ్డుకు మట్టి తరలిస్తున్న దృశ్యం...

మండల పరిధిలోని బిఎన్ హళ్లి గ్రామ సమీపంలో నల్లజాప గుట్టలో ఉన్న మట్టినిని ఎద్దేచ్ఛగా టిప్పర్లతో తరలిస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. భూపసముద్రం నుండి రాయదుర్గం వరకు ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టింది. అయితే రోడ్డుకు కావలసిన మట్టిని కాంట్రాక్టర్లు రైతుల వద్ద కానీ, ప్రభుత్వ భూముల్లో కానీ అనుమతులు తీసుకొని సమకూర్చుకోవాల్సి ఉంది. కానీ సదరు కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తవ్వి తరలిస్తున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వాల్టా చట్టం ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని, పైగా కాంట్రాక్టర్లకు అధికారులే వత్తాసు పలుకుతున్నట్లు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కాంట్రాక్టర్లు ఇదే గుట్టలో ఉన్న మట్టిని రోడ్డుకు తరలించి సొమ్ములు చేసుకుంటున్నారని ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మౌలిక సౌకర్యాలు కల్పించే విధి విధానంలో అధికారులు అనుమతులు తప్పనిసరి అని అలా కాకుండా అధికారులు అనుమతులు తీసుకోకుండా యద్దేచ్ఛగా మట్టిని తరలిస్తూ సొమ్ములు చేసుకుంటున్నా వైనం కంటికి కనబడుతుందని ప్రజా ప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంపై గుమ్మఘట్ట తహసీల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా మేము ఎలాంటి అనుమతులు మట్టిని తవ్వుకోవడానికి ఇవ్వలేదని ఈ సంఘటనపై కాంట్రాక్టర్లను విచారించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**గుత్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


పంట పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని ధర్మాపురం గ్రామంలో గురువారం రేకులకుంట శాస్త్రవేత్తల బృందం పంట పొలాలను పరిశీలించింది. ఈ సందర్భంగా కంది పంట సంరక్షణ కోసం కాపర్‌ఆక్సి టోరైడ్‌ను లీటర్ నీటికి 3 గ్రామాలు వినియోగించాలన్నారు. ఆముదం పంటకు ప్రొఫెన్‌ఫోర్స్‌ను లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలన్నారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయశంకర్, భాస్కర్‌రావు, నసిరుద్దిన్, ఎడిఎ వెంకటరాముడు, ఎఓ మెహరున్నీసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలు తనిఖీ

**గుంతకల్లు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**


రైతులను విచారిస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్ చిన్నమ్మ

సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీలో అవకతవకలు జరిగాయన్న నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రం నుండి వచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్ చిన్నమ్మ రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. మండలంలోని ఓబులాపురం, ములకలపెంట, దోసలుడికి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఎడిఎ పద్మజ, ఎఓ స్వాతి సమక్షంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులను పిలిపించి సబ్సిడీ విత్తనాలు తీసుకున్నారా లేదా అని ఆరా తీశారు. రైతుల నుండి సానుకూల స్పందన రావడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

## టీడీపీ సీనియర్ నేత నెట్టం రాంబాబు ధాతృత్వం

### - చిన్నముష్టూరులో సొంత నిధులతో ట్యాంకర్‌తో నీటి సరఫరా

**ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నెట్టం రాంబాబు ధాతృత్వాన్ని చాటు కొంటున్నారు. గ్రామం లో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది లు పడుతుండటంతో తన సొంత ఖర్చుతో ట్యాంకర్ ఏర్పాటుచేసి నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలకు నీటి సమస్య నుండి కాస్త ఊరట లభిస్తోంది. ఈ సందర్భంగా రాంబాబు చేస్తున్న సామాజిక సేవను గ్రామస్థులు కొనియాడారు. నెట్టం రాంబాబు తమ కష్టసుఖాల్లో భాగస్వామియై నేనున్నాని ఆదుకొంటున్నారని పేర్కొన్నారు.

## 14న రాజ్యాంగంపై అవగాహన సదస్సు

**అమరాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఈనెల 14వతేదీన రాజ్యాంగం పూర్వం తరువాత భారతదేశ ప్రగతి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ఉపాధ్యాయుడు సీటీతిప్పేస్వామి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభమవుతుందని ఇందులో ఓబిసి, ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీల జీవనప్రగతి, రాజ్యాంగం సాధించిన అభివృద్ధిఫలాలు అందరికిదక్కాయా, అంబేద్కర్ ఆశయాలు, అధ్యయనం అనే అంశాలపై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మేధావులు, విద్యావంతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

04ATP12_04ATP12.qxd 12-09-2024 PM 10:49 Page 1



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - త్వరలోనే రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్‌ల పంపిణీ - ప్రత్యామ్నాయ విత్తన పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి రైతు సేవా కేంద్రం వద్ద ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించి విత్తన పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తక్కువ వర్షభా వం పరిస్థితులకారణంగా రైతులు నష్టపోరాదని, రైతులకు చేదోడువాదోడుగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టా త్మకంగా, ప్రత్యామ్నాయ పంటల సాగుకై 80 శాతం సబ్సిడితో ఉలవలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నా యుడు రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నా రన్నారు. రైతులపై చిత్తశుద్ధితో ఉలవలు 10 కిలోల బస్తా రూ.870 అయితే రూ.696 సబ్సిడి పోను మిగిలిన మొత్తాన్ని రైతులు చెల్లించి ఉలవలు తీసుకెళ్లే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులను జగన్ పూర్తి స్థాయిలో విస్మరించారని, ఐదు సంవత్సరాలు కావడంతో రైతన్నలకు డ్రిప్, స్ప్రింక్లర్లు, సూక్ష్మ సేద్య పరికరాలు ఏ ఒక్కటి ఇవ్వలే దన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పూర్తి స్థాయిలో త్వరలోనే రైతులకు సూక్ష్మ సేద పరికరాలు అందజేస్తా మని ఇప్పటికే సబ్సిడితో సూ క్ష్మసేద్య పరికరాలకు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందన్నారు. ముఖ్య మంత్రి బాబు హంద్రీ నీవా ప్రాజెక్టు మెయన్ బ్రాంచ్ కెనా ల్‌నీరు ఇచ్చారని, జగన్ ప్రభు త్వంలో రైతులకు సాగు, తాగునీరు అందించలేదన్నారు. త్వరలోనే హెచ్ఎన్ ఎస్ మెయిన్ బ్రాంచ్ కెనాల్‌తో నీటిని విడుదల చేసి తాగు, సాగునీటికి ఇబ్బ ందులు పడుతున్న తలుపుల, ఎన్‌పికుంట మండలాలకు నీటిని అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపి సీడ్స్ జిల్లా మే నేజర్ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ ఏడి సత్యనారాయణ, వ్యవసాయ అధికారి శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# అనంత నాయకత్వంలో వైసీపీకి పూర్వ వైభవం

## - అనంతకు అభినందనల వెల్లువ



అనంత వెంకటరామిరెడ్డిని సత్కరిస్తున్న పార్టీ సీనియర్ నేతలు



అనంతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



అనంతను సన్మానిస్తున్న నవోదయ కాలనీ నాయకులు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో వైసీపీకి మరోమారు పూర్వ వైభవం సాధ్యమని పలువురు నేతలు ధీమా వ్యక్తంచేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షునిగా నియమితులై జిల్లాకు విచ్చేసిన అనంత వెంకటరామిరెడ్డికి గురువారం పెద్ద ఎత్తున పార్టీ నేతలు కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించి అభినందనలుతెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంతోపాటు జిల్లాలోని పలు నియోజకవర్గా కలుచెందిన పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి ఆత్మీయంగా సత్కరించారు. వైఎస్ఆర్ సిపి గతంలో జిల్లాలో పార్లమెంట్ స్థానంతోపాటు అసెంబ్లీ స్థానాలు అన్ని కైవసం చేసుకుందని అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో మరోమారు అదే విజయం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పలువురు నేతలు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు కలిగి పార్లమెంట్ సభ్యునిగా అన్ని గ్రామాల్లోనూ, అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టిన అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణుల ంతా ఏకతాటిపైకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంత వెంకటరామిరెడ్డిని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీంతోపాటు జిల్లాలోని పలువురుప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నేతలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు కలిసి అభినందించారు.

# గ్రామ పంచాయితీల అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అమలు చేసేందుకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో 30 గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను అందజేసినట్లు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. గురువారం పట్టణంలోని జూనియర్ కళా శాల ఆవరణం నుంచి వాల్మీకి సర్కిల్ వరకు ఎమ్మెల్యే రాజు ట్రాక్టర్‌ను డ్రై వింగ్ చేసుకొంటు పట్టణమంతా ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లను అందజేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే రాజు మాజీ, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లా డుతూ.. పంచాయితీల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. గ్రామా లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. గ్రామాలలో పచ్చని చెట్లు పెంచి సుందర వనంగా తీర్చి దిద్దాలన్నారు. గ్రామాల అభివృద్ధి పంచాయితీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు. ప్రజల సహ కారంతోనే సమస్యలు తొలగిపోతాయని అన్నారు. గ్రామాల సర్పం చు లు, అధికారులు సమన్వయంతో ప ని చేయాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర కార్యద ర్శి శ్రీనివాస్‌మూర్తి, సత్యసాయి జి ల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్లు నరసింహ రాజు శ్రీనివాసులు, హను మంతు, పార్వతి, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, మేఘన రమేష్, బల రాం, ఉమాశంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, సర్పంచులు నాగరాజు, రామాంజినేయులు, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మి నారా యణ, టిడిపి నాయకులు, కార్య కర్త లు, గ్రామ పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారంచూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం)కు ప్రజల నుంచి 95 ఫి ర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు. ప్రజ ల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారంచూపాలనే రాష్ట్రప్ర భుత్వ ం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్ర మం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీష న్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లా డారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారు లకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసు కునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్య భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివా దాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటు అదనపు ఎస్పీ డివి.రమణమూర్తిప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు.

# అనంతపురంలోని ఆర్‌డిటి స్టేడియంలో దులీప్ ట్రోఫీ రెండవ రౌండు పోటీల దృశ్య మాలిక





















# శవ రాజకీయాలు మానుకో జగన్‌మోహన్‌రెడ్డి - ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

వరద ప్రభావం వల్ల విజయవాడ అతలాకుతలమవుతుంటే ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 రోజుల నుంచి అక్కడే ఉండి మంత్రు లతో ఎమ్మెల్యేలతో ఆర్మీ జవాన్లతో గం డ్లను పూడుస్తూ ప్రజలకు అండదండలుగా ఉండి సేవలు అంది ంచారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాతి భవ నంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేరాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామిలు మాట్లాడుతూ.. విజయ వాడకు వరదలు రావడంతో జగన్ వాటిపై శవ రాజకీయాలు చేస్తున్నా రని ఎమ్మెల్యే రాజు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జగన్ తీరుపై విరుచుకు పడ్డారు. విజయవాడలో వరదలు సంభవించి విపత్తు ఏర్పడితే ముఖ్యమంత్రి కలెక్టర్లతో ఉంటూ ప్రజలకు అండగా ఉన్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన జగన్ వరదలపై శవ రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. జగన్, ఆ పార్టీ నాయకులు వరద బాధితుకలు ఒక్క పైసానైనా ఖర్చు పెట్టారా, కనీసం పులిహోరా పొట్లమైనా అందించారా అంటూ 11 మంది ఎమ్మెల్యేలకు వారు ప్రశ్నించారు. మృ తుల కుటుంబాలకు ఓదార్చాల్సిన సమయంలో వారి వద్ద చిరునవ్వు చిందిసు న్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ విపత్కర పరిస్థిథిలో బాధితు లకు కలవక జైల్లో ఉన్న నందిగామ సురేష్‌ని కలిసి నీతి మాటలు మాట్లా డుతూ.. లండన్ వె ళ్లో ం ద ు క ో ం ప్రయత్నిస్తున్నాడని జగన్ ఒక సైకోలా ప్రవర్తి స్తున్నారని వారు పేర్కొ న్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజు, మా జీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉచిత మెగా డిఎసీ ్స అభ్యర్థులకు డిగ్రీ కళాశాల ఆవరణంలో మెటీరియల్ పంపిణీ చేశారు. మెగా డిఎస్సీలో అభ్యర్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులు అయిన తర్వాత మన నియోజకవర్గంలోని మన ప్రాంత పిల్లలకు విద్యను అంది ంచే లా మీరు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి శ్రీని వాస్‌మూర్తి, పట్టణ మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారాయణ, దాసిరెడ్డి, కుమారస్వామి, కౌన్సిలర్ నరసింహారాజు, మాజీ కౌన్సిలర్ నాగరాజు, ఉపా ధ్యాయులు భూతన్న, మహా లింగప్ప, జోగప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



ఉచిత మెగా డిఎస్సీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# 90 రోజుల పాలనలో పింఛన్ ఇవ్వడంతప్ప ప్రభుత్వం ఒరగబెట్టిందేమీలేదు..!

## -ఇచ్చిన హామీలు అమలు చేయమంటే భయమేస్తుందనే సీయం చంద్రబాబు ఒక్కరే - ప్రభుత్వ నిర్వాకం, నిర్లక్ష్యంవల్లే విజయవాడ తదితర ప్రాంతాల్లో వరద ముంపు, ప్రాణనష్టం - ప్రజలు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం కుట్ర, కక్షపూరిత రాజకీయాలు చేయడం దారుణం - ఆగస్టులోనే జరుగాల్సిన ఐఏబీ సమావేశాన్ని వాయిదా వేస్తూ రావడం సరైందికాదు -విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలోని టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చి 90 రోజులు పూర్తికాగా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేయడం మినహా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తన మార్కును చూపించలేదని ఓట్లు వేయించుకొని పదవులు పొంది ఇచ్చిన హామీలు అమలు చేయమంటే భయమేస్తుందని స్వయంగా ముఖ్యమంత్రి స్థానంలోవున్న చంద్రబాబునాయుడు చెప్పడం దారుణమ న్నారు. 45 సంవత్సరాల సుధీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన వ్యక్తి ఎన్నికల సమయంలో ఎలాంటి ముందుచూపు లేకుండానే అబద్ధపు, ఆచరణ సాధ్యంకాని హామీలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో సంభవించిన అనూహ్యమైన వరదలవల్ల మరింత చెడ్డపేరును ప్రభుత్వం మూటగట్టుకుం దని ప్రభుత్వ నిర్వాకం, నిర్లక్ష్యం కారణంగానే విజయవాడ తదితర ప్రాం తాలు ముంపునకు గురయ్యాయని ఆరోపించారు. చంద్రబాబు తన వైఫల్యా లను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎప్పుడో జరిగిన టీడీపీ కార్యాలయంపై దాడి పేరుతో విజయవాడలో వైఎస్సార్‌సీపీ ప్రధాన నాయ కులు, మాజీ ఎంపీ నందిగామ సురేష్ తదితరులను అరెస్టు చేశారన న్నారు. అంతే కాకుండా జగన్‌పై దేశద్రోహం కేసు పెట్టాలని బోట్లు ప్రకాం బ్యారేజీను ఢీకొట్టడానికి వైఎస్సార్‌సీపీ, జగనే కారణమని ఆరోపిస్తున్నారని వాపోయారు. వరదల నుండి ప్రజలను రక్షించే అవకాశం ఉన్నా అమరావతికి చెడ్డపేరు రాకూడదని, తమ ఇళ్లను కాపాడుకోవడానికి చేసిన నిర్ణయం కారణంగానే వరద ముంపు జరిగి దాదాపు 80 మంది ప్రాణాలు కోల్పో యారని ఇంత ఆధునిక ప్రపంచంలో ఇలా జరగడం బాధాకరమన్నారు.

**అవినీతి పరులైన అధికారులను నియమిస్తుండటం దారుణం :**

రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అధికారుల సస్పెన్షన్లు ఎత్తివేసి ఉద్యోగాల్లో నియమించుకొంటుండటం దారుణమని వై.విశ్వేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. స్కిల్ కేసులోవున్న పెండ్యాల శ్రీనివాస్‌కు తిరిగి పోస్టింగ్ ఇవ్వడం, కిందిస్థాయి విషయానికొస్తే ఉరవకొండలో తీవ్రమైన అవినీతి కేసులోవున్న సీఐ సస్పెన్షన్ ఎత్తివేసి తమ అడుగులకు మడుగులొత్తుతాడని తిరిగి ఇక్కడ నియమిస్తుండటం, వెపన్ మిస్సింగ్ కేసును ఎదు ర్కొంటున్న, లాకప్‌డెత్, పోలీస్ స్టేషన్ పక్కనే హత్య జరిగిన సమయం లో వున్న ఎస్ఐను మళ్లీ తీసుకొస్తూ సమాజానికి ఈ ప్రభుత్వం ఏం సందే శమిస్తోందని ప్రశ్నించారు. గ్రామాల్లో చిరు ఉద్యోగుల మీద కక్షసాధింపులు, బలవంతపు రాజీనామాలు చేయించడం మానుకోవాల న్నారు. ఆగస్టులోనే జరుగాల్సి ఐఏబీ సమావేశాన్ని నిర్వహించకుండా వాయిదా వేస్తూ రావడం సరైందికాని సాగునీటి కేటాయింపులపై స్పష్టతలేక రైతులు అయోమయంలో ఉన్నారని వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

**తుంగభద్ర, శ్రీశైలం నీళ్లు తెచ్చుకొని, నిల్వ చేసుకోలేని పరిస్థితి**

తుంగభద్ర, శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి నీళ్ళున్నా తెచ్చుకొని నిల్వ చేసుకోలేని పరిస్థితులు ఉన్నాయని బెస్త కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కె.వి.రమణ విమర్శించారు. టీబీ బోర్డు నిర్ణయం మేరకు జిల్లాకు 26 టీఎంసీల నీళ్లు ఎలా తెస్తారో, 10 టీఎంసీల నీ రు తాగడానికిపోతే మిగి లిన 16 టీఎంసీలతో 1.8 లక్షల ఎకరాలకు సాగునీరు ఎలా ఇస్తారో చర్చిం చడానికి ఐఏబీ సమావేశం నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. ఎల్ఎల్‌సీ నుండి పీఏబీఆర్ 6 టీఎంసీల నీటిని తెచ్చుకునే పెద్దమనుషుల ఒప్పందం ఎలా అమలు చేస్తారన్నారు. 40 టీఎంసీల నీటిని ఎలా తెస్తారో చెప్పాల్సి ఉందన్నారు. వరదలనే ఎదుర్కోలేని చంద్రబాబు కరోనా లాంటి విపత్కర పరిస్థి తులు వస్తే ప్రజల ప్రాణాలకు ఎలా రక్షణ కల్పిస్తారని ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో ఉరవకొండ, కూడేరు ఎంపీపీలు నరసింహులు, నారాయ ణరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ సుశీలమ్మ, ఉరవకొండ, కూడేరు, వజ్రకరూరు పార్టీ కన్వీనర్లు సుంకన్న, రామచం ద్రారెడ్డి, సోమ శేఖర్‌రెడ్డి, నాయకులు అశోక్‌కుమార్, వీరన్న, గోవిందు, బసవరాజు, ఈడిగ ప్రసాద్, ఈశ్వర్‌బాబు, ఆసీఫ్, ఉస్మాన్, ఆంజినేయులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి